Vol. XIV
No. I

20th March 1958
(Thursday)



Andhra Pradesh Legislative Assembly Debates

Official Report

(PART II—Proceedings other than Questions and Answers)

CONTENTS

NOTE—*at the commencement of the speech denotes confirmation from the member not received in time.

PRINTED BY SADHANA PRINTERY, HYDERABAD,
FOR THE DIRECTOR, GOVERNMENT PRESS, HYDERABAD.

The
Andhra Pradesh Legislative Assembly
Debates

[Part II-Proceedings other than Questions and Answers]

OFFICIAL REPORT

48th day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
Thursday, the 20th March 1958.

The House met at Half Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

QUESTIONS AND ANSWERS

(See Part I)

BUDGET-DEMANDS FOR GRANTS

Demand No. XXIII Co-operation-Rs. 1,29,73,500

Demand No. XLVII Other State Works Rs. 60,13,000

The Minister for Co-operation (Sri Mehdi Nawaz Jung): Mr. Speaker, Sir. On the recommendation of the Governor, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 1, 29, 73, 500 under Demand No. XXIII — Co-operation."

"That the Government be granted a sum not exceeding Rs. 60, 13,000 under Demand No. XLVII — Other State Works."

Mr. Speaker : Motions moved

Sri Mehdi Nawaz Jung: Sir, I consider it a great privilege to move the Demands which relate to very important

National Schemes. 'Co-operation' finds a very important place in our Second Five-year Plan. Now, we have to realise that in the times to come, every thing — particularly, in the rural areas — has to go all the way through co-operative means and co operative methods. The sources of production, the means of distribution, marketing and consumption — all have to be made co-operative. Therefore, it becomes a duty of the Government to see that full attention is paid and all the facilities necessary and funds required are furnished to see that our schemes are implemented successfully Sir, there is always a great demand for co-operative societies. The formation of co-operative societies is not a difficult job But the maintenance of societies is a matter of great urgency. We find here that the demand for the co-operative societies is there, but the presence of co-operators is lacking. It is all right to have co-operative societies which are not of much advantage until we have co-operators. To have a thing is some thing different from becoming some thing. What I would appeal in this connection to all those who urge for the formation of co-operatives is to think in terms of mutuality, to think in terms of co-operation, to feel that they are co-operators and to become co-operators. To become co-operators is more important than to form co-operative societies.

In the Budget for 1958-59, Government have taken care to provide funds for all the new schemes. To know what the new schemes would be in 1958-59, I would request the hon. Members to see to the continuing and new schemes of the Second Five-year Plan at page 23, page 25 and page 48. That will give an idea as to how the question of expanding the co-operative movement and participating in new schemes is finding funds.

I would just like to tell you, Sir, in brief, that the amount provided in the budget covers:

Direction	Rs.	6,50,000
Superintendence.		59,59,000
Other Charges.		1,49,400
Grants-in-aid		62,15,100

And, therefore, it all comes to about Rs 1,29,73,500.

I would particularly like to mention, Sir, that the expansion of rural credit has been made very easy owing to the loans that are given by the Reserve Bank of India on short-term and medium-term basis.

Then, again, Sir, about the Second Five-year I would like to quote the figures that might enlighten the hon. Members as to how the money is going to be spent in Andhra Pradesh :—

		Andhra	Telangana
Expansion of Rural Credit Societies	Rs.	5,57,000	4,43,000
Expansion of activities of Land Mortgage Bank for the issue of long-term loans.		58,000	96,000
Development of co-operative marketing.		29,78,000	13,56,000
Tobacco marketing		4,81,000	...
Co-operative marketing for cocoanuts.		48,000	...
Training of subordinate personnel.		4,50,000	3,09,000
Education of office-bearers.		36,000	40,000
Establishment of research survey of statistical wing in the co-operative department	Rs.	90,000	
Organisation of Labour Contract and Forest Coupe Societies		45,000	

Pilot Scheme for integration of rural credit	91,000	
Co-operative farming.	86,000	10,000
Urban Credit Supply.	3,50,000	

Sir, I would like to quote a few figures about the Marketing. The Government contributes to the share capital of Primary and Apex Marketing Societies according to be need. So, 1957-58 the amout was Rs. 5 lakhs and in the coming year - 1958-1959, Rs. 13 lakhs have been provided.

		1957-58	1958-59
Loan for the construction of godowns of large-scale societies.	Rs.	9.00,000	15,00,000
Sanction of subsidy for construction of godowns.		4,50,000	7,20,000
Sanction of loans for establishing Processing Plants.		2,58,000	4,45,000
In Telangana for Processing.		70,000	1,50,000
Loans for construction of godowns.		3,52,500	6,75,000
Subsidy for construction of godowns.		1,17,500	2,25,000

Thus, the hon. Members will see that the figures have been more or less doubled in almost all the cases. The Marketing Societies are being formed and they are hoped to do well.

There is a provision of about Rs. 48,000, as I have said just now, for having co-operative marketing for cocoanuts. And also for having co-operative marketing in tobacco Rs. 4,18,000 have been provided.

The most important item as I would consider is the training of subordinates and the training of personnel.

The training of 240 Senior Inspectors, 720 Junior Inspectors and the training of 300 non-official subordinates is a matter which will be taken on hand.

To assess the advantages and benefits of the co-operative movement, there is going to be a wing—statistical wing, in the department, for which Rs. 90,000 have been provided.

Similarly, pilot schemes for integrated credit, that is the formation of large scale societies along with godowns, are also undertaken and the same will be pursued. These schemes are going to be of great importance, so far as integrated credit is concerned.

Co-operative farming is a very important subject and this subject has been mentioned, and discussed, on many an occasion, at various councils, conferences and meetings. In this connection, the Government of India is very keen that co-operative farming should be introduced in India. There have been two deputations to China, who went there to study the co-operative farming problem. There have also been their reports on co-operative farming which have been accepted by the Rural Credit survey division of the Planning Commission. The question is a very difficult one, but the Government of India's policy is definite that co-operative farming societies should be formed. There are about 600 co-operative societies to be formed in the second Five Year Plan, out of which our share comes to about 60 societies. Amounts have been provided to create facilities for the formation of those societies. As regards the co-operative farming societies it may be said that in India we have co-operative farming societies, but according to Darling's report some of the societies are in name only; some are bogus ones; some are such which are run by the relations; and some are such which have been formed only to draw upon the

facilities that are provided by the Government. However, a beginning has been made in Andhra also and these societies have to be encouraged. We are quite prepared that the formation of these co-operative farming societies must be taken in hand. I may just casually mention here that this question was placed before the Andhra Pradesh Co-operative Advisory council, some members of which have been present here; but they refused to consider the question: they said that co-opetative farming does not suit their temperament, their ways and their methods of business. However, it is considered now that we may make an experiment in areas like Karur in Nellore District where there is a lot of uncultivated land and also in project areas under Kadam. This is a subject which requires a very keen study, and I hope that hon. Members of the House will make a study of the question and prepare themselves for the formation of co-operative societies. It would be a matter of great achievement if our zamindars could make a beginning and start adopting co-operative farming methods on their own zamindaris and thus set an example for others. Whether you accept it at the moment or not, co-operative farming societies have to come into existence and have to find a place. It may take a few years no doubt, but a beginning has to be made.

Then as regards milk supply, a scheme of about Rs. 4,50,000 is being taken on hand for Nellore town. The milk-supply scheme in Secunderabad has been entrusted to the Animal Husbandry Department.

As regards the second demand, Sir, I may quote a few figures to show how the budget for the year 1958-59 comprises of items connected therewith. Rs. 15,00,000 have been provided in Andhra, and another Rs. 15,00,000 for Telangana, for industrial housing scheme, and

Rs. 8,00,000 for industrial housing scheme amenities. Thus it comes to Rs. 38,08,000. For low-income housing schemes, Rs. 17,00,000 have been provided for Telangana only. For slum-clearance and sweepers, housing Rs. 3,75,000 for Telangana and Rs. 1,30,000 for Andhra have been provided. In all, it comes to Rs. 60,13,000 under this Demand. As regards loans and advances by the State Government, Demand No. 12, that comes to about Rs. 68,35,000; but this demand will be moved by the hon. Minister for Finance, though the amount will come to our budget. The low income housing has become very popular and has been very well all over Andhra and in Telangana. The amounts provided are not sufficient, and the demand is very great. Further efforts will be made to find more money as far as convenient and possible. The Industrial Housing schemes also have done very well, but it may be mentioned here that due to the rent fixed by the Government of India the Industrial housing scheme has not become very popular, although there is demand for it. There was a demand that the rent should be reduced and it has been done is some cases and the houses have been occupied. Slum-clearance is a question which requires enormous amounts. The funds provided are not sufficient, but a beginning has to be made, although in Hyderabad city and Secunderabad City slum-clearance has been done on a very large scale and crores and crores of rupees have been spent.

I beg to suggest, Sir, that hon. Members of the House will kindly consider the demands with sympathy and with co-operation and grant the demands. I look forward to receive valuable suggestions from the hon. Members.

Demand No. XXIII - Co-operation - Rs. 1,29,73, 500/-

Sri Vavilala Gopalakrishnayya (Sattenapalli): I beg to move:
To reduce the allotment of Rs. 1,29,73,500/-
for Co-operation by Rs. 100/-

To criticise the delay in registration of Co-operative Societies either of Credit or of Non-Credit and particularly cottage industries.

Sri G. Ganga Reddy (Mudhole): I beg to move.

To reduce the allotment of Rs. 1,29,73,500/-.
for Co-operation by Rs. 100/-

సహకార శాఖలో, ప్రభుత్వము తమ ఉద్యోగులను నియమించి అధికారములో ఉన్న పార్టీ జోక్యము గలిగించుకొని సహకారోద్యమవృద్ధికి అడ్డు పడుతున్నందులకు

To reduce the allotment of Rs. 1,29,73,500/-
for Co-operation by Rs. 100/-

సహకార సంస్థలు వాగ్దానము చేసిన పనులు కలుగ చేయక ప్రజలను మోసగించుచున్నందులకు

To reduce the allotment of Rs. 1,29,73,500/-.
for Co-operation by Rs. 100/-

సహకార సంస్థల రిజర్వుఫండు చట్టప్రకారము నిల్వలు చేయలేకుండనందులకు అట్టి ఫండులను అనవసరముగా వ్యయపరచుచుండునందులకు

To reduce the allotment of Rs. 1,29,73,500/--
for Co-operation by Rs. 100/-

సహకార సంఘములు రద్దుచేయబడిన తర్వాత వాటి సంబంధమయిన నిలవలు, ఫండులు, లావా దేవీలు తేలక సంఘ సభ్యులను మోసగించు చుండునందులకు

To reduce the allotment of Rs. 1,29,73,500/-
for Co-operation by Rs. 100/-

తెలంగాణాలోని పరపతి సంఘములు ధాన్యము నిలవచేయు సంఘములు పట్టణ ఋణ పంపక సంఘములు గ్రామాభివృద్ధి సంఘములు గ్రామ బ్యాంకులు మొదలగువాటి కార్యములు కుంటుపడి పోయినవాటి కార్యములను పరివర్తక ధనవంతులకు తోడు యిచ్చుచున్నందులకు

To reduce the allotment of Rs. 1,29,73,500/-
for Co-operation by Rs. 100/-

సహకార సంఘముల ఆడిట్ కనీసము సంవత్సరమున కొకసారైన చేయించలేక వ్యవహారమును కుంటుపరచుటకు కారకులు అయినందులకు

To reduce the allotment of Rs. 1,29,73,500/-.
for Co-operation by Rs. 100/-

మంథోల్ తాలూకా దేరగ్రామ బ్యాంకును స్థాపించెదమని వాటాధనము మొదలగునవి వసూలు చేసుకొని ఒక సంవత్సరము అయినప్పటికిని అప్పుల విడుదల చేయలేక పోవుట

To reduce the allotment of Rs. 1,29,73,500/-
for Co-operation by Rs. 100/-

తెలంగాణాలో కేంద్ర సహకార సంఘము యొక్క ప్రచురణలు, ప్రచారములు, విద్యాబోధన మొదలగు వాటిని సక్రమముగా పద్దు లేనందులకు, తెలంగాణాలో సహకార వ్యవసాయ సంఘములు మరియు చర్మ సహకార పరిశ్రమలు, పలు విధములయిన శ్రమ సహకార సంఘములకు గృహ నిర్మాణ సహకార సంఘములను కూలి సహకార సంఘములను మొదలగు వాటిని స్థాపించనందులకు

To reduce the allotment of Rs. 1,29,73,500/-
for Co-operation by Rs. 100/-

సహకారోద్యమ విద్యాబోధన కేంద్రములు తెలంగాణాలో స్థాపించక మరియు ప్రతిదానికి ఆంధ్రకే ప్రాముఖ్యత యిచ్చినందులకు.

Sri Baswa Maniah (*Andole*): I beg to move
To reduce the allotment of Rs. 1,29,73,500/-
for Co-operation by Rs. 100/-

10 సంవత్సరములనుండి చౌక మరియు గ్రైను బ్యాంకుల ఆడిటు చేయక ధాన్యమును గ్రామాధికారులనుండి కాజేయని ప్రభుత్వవిధానమును విమర్శించగలందులకు

Sri Pillalamarri Venkateswarlu (*Nandigama*): I beg to move
To reduce the allotment of Rs. 1,29,73,500/-
for Co-operation by Rs. 100/-

For the failure of the Government to take steps to amend the Co-operative Societies Act to enable the people to join the Societies in large numbers.

To reduce the allotment of Rs. 1, 29,73,500/-
for Co-operation by Rs. 100/-

For the failure of the Government to take action against officers who are responsible for mis-management and Loans Co-operative Society, Lingala, Jaggaiahpet Taluk.

Sri P. Satyanarayana (Samarlakota): I beg to move

To reduce the allotment of Rs. 1,29,73,500/-
for Co-operation by Rs. 100/-

ప్రభుత్వ విధానం విమర్శించుటకు

Sri S. Vemayya (Buchireddipalem-Reserved): I beg to move

To reduce the allotment of Rs. 1,29,73,500/-
for Co-operation by Rs. 100/-

జి.ఓ.నం. 200 ప్రకారము చేపలు పట్టుకొను పరపతి సంఘములకు, చెరువు, గుంట వగైరాలలో చేపలు పట్టుకొను హక్కును యివ్వక, వ్యక్తులకు పంచాయితీ బోర్డులకు యిచ్చుచున్నందుంలకు-

To reduce the allotment of Rs. 1,29,73,500/-
for Co-operation by Rs. 100/-

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా విడవలూరు చేపల పరపతి సంఘమునకు వావిళ్ల చెరువు చేపలు పట్టుకొను హక్కును యీ ఫసలీలో యివ్వక, పంచాయితీ బోర్డుకు యిచ్చినందుకు నెల్లూరు తాలూకా మాదిరాజు గూడూరు చేపల పరపతి సంఘమునకు ఇవ్వక పంచాయితీబోర్డుకు యీ ఫసలీలో యిచ్చుచున్నందుకు, జి. ఓ. 200 ను గౌరవించి, మన్నించనందుకు—

To reduce the allotment of Rs. 1,29,73,500/-
for Co-operation by Rs. 100/-

లంకభూములను ఫీల్డు కో-ఆపరేటివ్ సొసైటీలకు పూర్తిగా యివ్వక 1/3 భాగమును వేలము వేయు పద్ధతిని విరమించనందుకు

To reduce the allotment of Rs. 1,29,73,500/-
for Co- peration by Rs. 100/-

నెల్లూరు జిల్లా, నెల్లూరు తాలూకా పాపిరెడ్డి పాలెం హరిజనులు పరపతి సంఘమును యేర్పాటు చేయమని డిపాజిట్ కట్టినను గత నాలుగు సంవత్సరములనుండి సంఘమును రిజిష్టరు చేయుటకు జాప్యము జరుగుచున్నందులకు

Sri M. Nagi Reddy (Macherla): I beg to move

To reduce the allotment of Rs 1,29,73,500/- for Co-operation by Rs. 100/-

చేనేత పారిశ్రామికుల సహకార సంఘాలకు సెస్సుఫండు నిధినుండి సకాలములో డబ్బు మంజూరు చేయక జాప్యం చేస్తున్నందులకు

To reduce the allotment of Rs. 1,29,73,500/- for Co-operation by Rs. 100/-

సహకార చట్టాన్ని సవరించి పంచవర్ష ప్రణాళిక క్రింద సహకార ఉద్యమానికి కేటాయించిన మొత్తాలను పేద, మధ్యతరగతి ప్రజలకు చెందే యేర్పాట్లు చేయుటలో ప్రభుత్వం జాప్యం చేస్తున్నందులకు

To reduce the allotment of Rs. 1,29,73,500/- for Co-operation by Rs. 100/-

నెల్లూరు జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంకువారు బ్యాంకు యెన్నికలు న్యాయంగా జరుగుటకు బ్యాంకు బైలాలను సవరించి, యూనియన్ల ప్రాతినిధ్యం తీసివేయమని ఏకగ్రీవముగా కోరినప్పటికి, సదరు బైలాలను రిజిష్టరు చేయుటలో జరుగుచున్న జాప్యానికి

To reduce the allotment of Rs. 1,29,73,500/- for Co-operation by Rs 100/-

సహకార సంఘాలలో చేరదలచుకొన్నవారందరికీ, చేరే అవకాశము కలిగించుటలో ప్రభుత్వము విఫలమైనందులకు

Sri Krishnamachari (Sangareddy-General): I beg to move

To reduce the allotment of Rs. 1,29,73,500/- for Co-operation by 100-/

భూమితనఖా సంఘములద్వారా అప్పులు త్వరగా లభించునట్లు ఏర్పాట్లు చేయనందులకు

To reduce the allotment of Rs. 1,29,73,500/-
for Co-operation by Rs. 100/-

సహకార సంఘములు ఇనాం భూములపై అప్పులు ఇవ్వనందులకు

To reduce the allotment of Rs. 1,29,73,500/-
for Co-operation by Rs. 100/-

వ్యవసాయమునుగురించి కో-ఆపరేటివ్ సంఘములు ఏర్పాటు చేయలేక పోయినందులకు

To reduce the allotment of Rs. 1,29,73,500/-
for Co-operation by Rs. 100/-

రాంపురం, సంగారెడ్డి తాలూకాలోగల కో-ఆపరేటివ్ సొసైటీపై సరిఅయిన పర్యవేక్షణ లేనందులకు.

To reduce the allotment of Rs. 1,29,73,500/-
for Co-operation by Rs. 100/-

ఋణగ్రస్తుని ఆస్థి వేలము వేయునపుడు సివిల్ సీజరు కోడుకు విరుద్ధముగా ప్రవర్తించుచున్నందులకు

Sri B. Rama Reddi (Mydukur): I beg to move
To reduce the allotment of Rs. 1,29,73,500/-
for Co-operation by Rs. 100/-

రైతు ఋణ నివారణకై తగినంత శ్రద్ధ తీసికోనందుకు

Sri D. Narsaiah (Huzurnagar): I beg to move
To reduce the allotment of Rs. 1,29,73,500/-
for Co-operation by Rs. 100/-

సహకార పరపతి సంఘములద్వారా రైతుల పరపతి పెంచకపోవడం గురించి

To reduce the allotment of Rs. 1,29,73,500/-
for Co-operation by Rs. 100/-

తాలూకా అగ్రికల్చరల్ కో-ఆపరేటివ్‌లు సరిగా పనిచేసేటట్లు చర్యలు తీసుకోక పోవడం, వాటిలో తిష్టవేసిన సంస్థ అభివృద్ధికి ఆటంకముగా ఉన్న వారిని తొలగించక పోవడం ప్రజాతంత్రయుతంగా ఎన్నికలు జరుపుటకు పూనుకోక పోవడమునుగురించి

పరపతి సంఘం నియమాలు, రూల్సు, ప్రజలకు ఆటంకముగా ఉన్నవాటిని మార్చకుండుటను గురించి

To reduce the allotment of Rs. 1,29,73,500/-
for Co-operation by Rs. 100/-

గ్రేన్ బ్యాంకులు మొదలగు సహకార సంస్థల సొమ్ము ఆపహరించి లెక్కలు చెప్ప నిరాకరించేవారిని, బాకీలు పెట్టి దాట వేస్తున్న వారినుంచి సొమ్ము రాబట్టక పోవడంగురించి

Sri B. Dharma Bhiksham (Nakrakal): I beg to move
To reduce the allotment of Rs. 1,29,73,500/-
for Co-operation by Rs. 100/-

సహకార సంఘములు ఏర్పాటు చేయుటలో నిర్లక్ష్యం, రిజిష్టర్ చేయుటలో విలంబన గురించి చర్చించుటకు గాను.

Sri G. Ramulu (Huzurabad-Reserved): I beg to move
To reduce the allotment of Rs. 1,29,73,500/-
for Co-operation by Rs. 100/-

హుజూరాబాద్ తాలూకా జమ్మికుంట గ్రామ చతరంజి పారిశ్రామిక సహకార సంఘము పేరును మార్చివేయుటకు ఇచ్చిన విజ్ఞాపనములను కరీంనగరం జిల్లా డిప్యూటీ రిజిష్ట్రారు కార్యాలయమువారు మూలనవేసి ఉంచినందులకు

Sri P. Narasinga Rao (Huzurabad-General): I beg to move
To reduce the allotment of Rs. 1,29,73,500/-
for Co-operation by Rs. 100/-

To criticise inordinate delay in registering credit and other Societies and in sanctioning loans.

Sri K. L. Narsimma Rao (Yellandu-General): I beg to move
To reduce the allotment of Rs. 1,29,73,500/-
for Co-operation by Rs. 100/-

సహకార సంస్థలలో స్వార్థపరశక్తులు జరుపుచున్న అక్రమాలను అరికట్టకపోవడంగురించి ప్రజాధనాన్ని దిగమింగి సహకార విధానం ఎడల ప్రజలలో అసహ్యం ప్రబలుటరీతిగా ప్రవర్తిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోనక పోవడం గురించి

To reduce the allotment of Rs. 1,29,73,500/-
for Co-operation by Rs. 100/-

హెచ్.ఎ.సి.ఎ. లో జరిగిన నష్టాలకు బాధ్యతలను బైటపెట్టక పోవడం గురించి, వారిని శిక్షించక పోవడం గురించి

To reduce the allotment of Rs. 1,29,73,500/-
for Co-operation by Rs. 100/-

సహకార సంస్థలలో ప్రభుత్వ పెట్టుబడి సద్వినియోగం జరుగుచున్నదా? లేదా? అని పరిశీలించి వివరాలను శాసనసభకు అందచేయకపోవడం గురించి

To reduce the allotment of Rs. 1,29,73,501/-
for Co-operation by Rs. 100/-

కో-ఆపరేటివ్ క్రెడిట్ బ్యాంకున్నకు జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంకులకు తగినంత ధనం కేటాయింపక పోవడంగురించి, రిజర్వు బ్యాంకునుండి తగినంతగా కేటాయింపక పోవడం గురించి

Demand XLVII-Other State Works-Rs. 60,13,000/-

Sri Vavilala Gopalakrishnayya: I beg to move
To reduce the allotment of Rs. 60,13,000/-
for other State works by Rs. 100/-
To discuss the policy.

Sri Gopidi Ganga Reddy: I beg to move
To reduce the allotment of Rs. 60,13,000/-
for other State works by Rs. 100/-

ముథోళ్ తాలూకాలో తక్కువ ఆదాయముగల వారలకు గృహనిర్వహణ కార్యక్రమం చేయలేనందులకు

Sri Baswa Maniah: I beg to move
To reduce the allotment of Rs. 60,13,000/-
for other State works by Rs. 100/-

1857–58 లో సుమారు 30 లక్షలు పాలిటెక్నిక్ గురించి ఆంధ్రలోనే వ్యవహరించిన ప్రభుత్వ విధానమును విమర్శించ

Mr. Speaker: All these cut motions are now before the House.

*శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం): అధ్యక్షా, ఈనాడు Co-operative Demand మీద మాట్లాడుతున్నాము. కాని యీ శాఖ సహకారమేనా చేస్తున్నది? ప్రజలతో ఏ మాత్రమూ సహకరించుట లేదని చెప్పవలసి యున్నది దీనిలో "One for all and all for one" అనే సిద్ధాంతం ఉన్నది కాని అది ఆచరణలో కనిపించుటలేదు. Some political parties have got into the Co-operative movement and are trying to make capital out of it. అనేక ప్రాంతాలలో, జిల్లాలలో పొలిటికల్ పార్టీలు తమయొక్క అవసరాల కొరకే యీ సొసైటీలనూ, బ్యాంకులనూ ఉపయోగించుకొంటున్నాయని నేడు ఉదాహరణలతో చెప్పగలను.

శ్రీ డి. సంజీవయ్య: అన్ని పార్టీలూనా ?

శ్రీ వి. విశ్వేశ్వరరావు: ఈనాడు చాలా బ్యాంకులలోనూ, చాలా సొసైటీలలోనూ కాంగ్రెసు పార్టీవారు అధ్యక్షులుగా ఉన్నారు.

తండ్రి తరువాత ఆసొసైటీలను కొడుకుకు అప్పగించిన గ్రామాలు చాలా ఉన్నాయి. నేను ఉదాహరణ పూర్వకంగా చెప్పగలను. ప్రాథమిక సొసైటీలలోనికీ బ్యాంకులలోనికీ సభ్యులను చేర్చుకోకుండా కొంత మంది అనేక ఆటంకాలు పెట్టడం జరుగుతున్నది. ఈ విషయం తెలుసుకోవడానికి గత 2, 3 సంవత్సరాల నుంచీ రిపోర్టు లేదు. ఉద్యమం ఏలా సాగుతోందో, ఎన్ని గ్రామాలకు విస్తరించి ఏలా పని చేస్తోందో చెప్పడానికి అవకాశం లేదు. గత సంవత్సరపు రిపోర్టును బట్టి పూర్వం ఆంధ్ర రాష్ట్రంలోనే మొత్తం 17 వేల గ్రామాలు ఉండగా, 806 సొసైటీలు మాత్రమే ఉన్నట్లుగా మంత్రిగారు చెప్పారు. తెలంగాణా విషయంలో కూడా అనేక వేల గ్రామాలున్నప్పటికీ సొసైటీలుమాత్రం చాలా తక్కువే ఉన్నాయని చెప్పవలసి యున్నది. మొత్తం 6,594 సొసైటీలున్నాయనీ, 65 లక్షల రూపాయలు అప్పు ఇచ్చారనీ చెప్పడం జరుగుతోంది. ఆంధ్ర ప్రాంతానికి సంబంధించి 29.44 లక్షల మంది ప్రజలకు ఉపయోగపడుతోందనీ, ప్రాథమిక సొసైటీలలో 5,88,000 మంది సభ్యులున్నారనీ చెప్పారు. 5,88,000 మంది సభ్యులలో 3 లక్షల మందికి అప్పులు దొరక లేదనీ, 2 లక్షల మంది మాత్రమే అప్పులు తీసుకొన్నారనీ చెప్పారు. ఈ విధంగా దేశంలో 1% ప్రజలకు మాత్రమే యీ ఉద్యమం సహాయం చేస్తోందనీ లెక్కలనుబట్టి చెప్పవచ్చును. ప్రజలకు కావలసిన

అప్పులో 4% మాత్రమే యీ సహకారోద్యమం వల్ల లభిస్తున్న దని ఒక సందర్భంలో మంత్రిగారే చెప్పారు. దేశంలోని ప్రజానీకానికి కావలసిన అవసరాలకు, పెట్టుబడికి 6.4% మాత్రమే ప్రభుత్వంద్వారాఇచ్చే అప్పు వల్లగాని, సహకారసంఘాల ద్వారాయిచ్చేఅప్పువల్ల గాని లభిస్తోందని యీమధ్య National Council కూడా చెప్పింది. దానిని బట్టి Co-operative movementను గురించి ఒక్కమాటలో చెప్పాలంటే.

. . .

"The Co-operative credit system has not adjusted itself to the new demands imposed by a Socialistic pattern of Society and that it is proceeding on the traditional conservation the philosphies and objectives of the National Extension Scheme and Community development that a member of every family in a Village should be made eligible to become a member of atleast one Co-operative society, the shift in the emphasis that Co-operative credit should have greater relation to the credit worthiness of the purpose than credit worthiness of the personhave been lost sight of."

అప్పునిచ్చుటలో పర్పసా లేక పర్సనా అనేదిచూడ వలసిన అవసరం ఉన్నది. ఇంతవరకూ అప్పు తీసుకొనే వ్యక్తికి ఎంత ఆస్తిఉన్నది ఎంత repay చేస్తాడు అనే రూపంలో ఆలోచిస్తున్నారు. ఆ purpose ఏమిటి అని ఆలోచించడంలేదు. ఈ నాడు ప్రజానీకానికి కావలసిన అవసరాలను తీర్చడానికి యీసహకార సంఘాలు ముందుకురావడంలేదు. సహకారం చేయడానికి బదులు అసహకారం చేస్తున్నాయని చెప్పవలసి ఉంటుంది.

ఇక ప్రాథమిక సహకార సంఘాల విషయం తీసుకుంటే చాలా విచిత్రం కలుగుతుంది. ఈమధ్య శాసనసభలోనే మంత్రిగారు శ్రీకాకుళం బ్యాంకును supersede చేయడానికి కారణాలు చెబుతూ, mis-appropriation జరిగింది, యింకా allegations ఉన్నాయనీ అందువల్ల Directors' Board ను రద్దుచేసి Special Officer ను వేశామనీ చెప్పారు. కృష్ణాజిల్లాలో ఇటువంటివి అనేకం జరుగుతున్నాయి.

నందిగామ తాలూకాలోని లింగాల గ్రామంలో Co-operative Society president చాలా డబ్బు అపహరించాడన్నీ, అనేక బినామీ పట్టాలు తయారు చేశారనీ, forgery చేశారనీ ప్రభుత్వ దృష్టికి తెచ్చాము. కాని యింతవరకూ ఆ సొసైటీపైన ఏమీచర్యలు తీసుకోలేదు. ప్రభుత్వం గుర్తించి చర్యలు తీసుకోవాలంటే Co-operative movements ప్రత్యేకించి నిర్వహించే అధికారులు, Deputy Registrars వాటిని అమలు జరుపలేదు; అమలు జరుపలేక పోయారు, అమలు జరుపడానికి కనీసం సిద్ధపడలేదు అందుకు అనేక ఆటంకాలొచ్చాయి. ఎప్పటికప్పుడు ప్రభుత్వం తీసుకోవాలనుకొన్న చర్యలన్నింటికీ కొందరు అడ్డు పడడం జరిగింది. ఇంతవరకూ ఆ ప్రెశిడెంటును తొలగించలేదు. బినామీలను సరిచేయలేదు. అన్నింటిని వసూలుచేయడానికి సెంట్రల్ బ్యాంకు గాని, అక్కడవున్న Deputy Registrar గాని బాధ్యత తీసుకోలేదు. డిప్యూటీ రిజిస్ట్రారు యీ విధంగా కాలయాపన చేస్తూంటే ప్రభుత్వం చూస్తూఊరకున్నదని చెప్పవలసి వస్తోంది. ఆమధ్యన కృష్ణాజిల్లాలోని కొన్ని పెద్ద పెద్ద గ్రామాలలో కూడా 70 వేలు, 60 వేలు, 18 వేలు యీ విధంగా బినామీలు బయట పడడం జరిగింది. అక్కడవున్న presidents డబ్బును Bank నుంచి directగా తీసుకొంటూన్నారని తెలుస్తోంది నూజివీడు తాలూకాలోని గొల్లపల్లిలో బినామీలు అనేక రూపాలలో వచ్చాయి. వాయిదాలు మీరిపోతున్నాయి. Special Officer ను వేసినా అవన్నీ collect చేయడానికి పూనుకోలేదు. ఇట్లా ఎందుకు జరుగుతున్నది? ఇది బ్యాంకులకు అనుకూలమో, లేక అధికారంలో వుండే పార్టీలకు అనుకూలమైన వ్యక్తులచేతులలో ఇది ఉండడమో గాని కాలయాపనచేయడం జరుగుతున్నదని చెప్పవలసి ఉంటుంది.

"ఈ Societies ను register చేయడం చాలా తేలిక, వాటిని నిర్వహించడమే కష్టం" అని మంత్రిగారు యిప్పుడే చెప్పారు. కాని సొసైటీలను రిజిష్ట్రేషను చేయడమే జరుగడంలేదు. అధికారంలో ఉండేపార్టీల ప్రమేయంఉంటేనే, వారిప్రోత్సాహం ఉంటేనే, వారు Promotors గా ఉంటేనే రిజిష్ట్రేషను జరుగుతోంది. కాని లేకపోతే జరగడంలేదు. కనుగొప్పులం అనే గ్రామంలో ఒక సొసైటీ ఏర్పాటుచేయడానికి నేను 3 సం॥లు ప్రయత్నంచేశాను. నాతో Deputy Registrar సహకరించలేదు. Central Bank సహకరించలేదు. 3 సంవత్సరములు ప్రయత్నం

చేసిన తరువాత విరమింపవలసి వచ్చింది. కాని, ఈసొసైటీలను బాగా అభివృద్ధిలోకి తీసుకువెళ్లాలనీ చెబుతున్నారు. ఈ సొసైటీల పరిపాలనకు చిన్న సొసైటీలు అడ్డంవస్తాయని 1950వ సంవత్సరం రిపోర్టులో చెప్పారు. కొన్ని సొసైటీల నిర్వహణలో 11 లక్షలవరకూ నష్టంవచ్చిందనీ, కొన్నింటికి మాత్రమే 9లక్షలవరకూ లాభంవచ్చిందనీచెప్పారు. ఈమధ్యన All India Rural Survey వారు యీ సహకార ఉద్యమాన్ని విస్తరింప చేయాలనీ, కొత్తరూపంలో సొసైటీలను ప్రారంభించాలనీ, రైతాంగానికి ఎక్కువగా అందుబాటులో ఉండాలనీ, large sized societies కావాలనీ, యింకా Rural Banks ఏర్పాటు చేయాలనీ వారి రిపోర్టులో చెప్పారు. ఆప్రకారం large sized societies ను ఏర్పాటుచేయడం జరుగుతోంది. Rural Banks ఏర్పాటు చేయాలనే సిద్ధాంతంమంచిదే. కాని ప్రభుత్వం డైరెక్టర్సును నామినేట్ చేయడం అనునది చాలా అభ్యంతరకరమైన విషయం దానిలో ప్రభుత్వ పెట్టుబడులు కొన్ని ఉన్నవి; కాబట్టి మేమే మొదటి రెండు సంవత్సరములు డైరెక్టర్సును నామినేట్ చేయాలి అని చెప్పుచున్నారు. డెప్యూటి రెజిస్ట్రార్సు ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చి, బ్యాంకు డైరెక్టర్సును సంప్రదించి వారికి ఇష్టంలేకపోతే వారి సలహాలను మాకు ఇవ్వవద్దు అని చెప్పడం చాలా విచిత్రముగా ఉన్నది. ఎందుకు బ్యాంకు డైరెక్టర్సుకు ఇష్టం కావాలి, వారి ప్రమేయంఎందుకు ఉండాలి? వారి పార్టీవారినే నింపాలనే ఉద్దేశంతో ఇలా చేసినారని చెప్పవలసివస్తున్నది. రూరల్ బ్యాంక్సు గాని లార్జిస్కేల్ సొసైటీస్‌గాని organise చేయాలని అనేక గ్రామాల నుండి ప్రజలుముందుకు వస్తున్నప్పుడు వాటికి డైరెక్టర్సును నామినేట్ చేయుటకు బ్యాంకు ప్రసిడెంట్సును సంప్రదించి వారికి ఇష్టంఉన్న, వారి అనుజ్ఞ ఉన్నప్పుడే డైరెక్టర్సును పంపించండి; లేకపోతే లేదని డెప్యూటి రెజిస్ట్రార్సుకు ఎందుకు సలహా ఇవ్వవలసిన అవసరం ఏర్పడింది ? ఆ ప్రజల విశ్వాసం పొందినవారిని గాని ఇంతకుముందు సొసైటీసును నిర్వహించిన వారినిగాని ఎందుకు తీసివేయవలసి వచ్చినదో నాకు అర్థంకావడంలేదు. కొన్నిగ్రామాలలో క్రెడిట్ సొసైటీస్, మల్టి-పర్పస్ సొసైటీస్‌ను ఏకం చేసినప్పుడు వాటిలో పనిచేసిన ప్రసిడెంట్సును గాని, సెక్రెటరీస్‌ను గాని వారు బాధ్యతతో ఆక్షేపణలేకుండా నిర్వహించినప్పుడు వారినే ఎందుకు నామినేట్ చేయ కూడదు? బ్యాంకు ప్రసిడెంట్సు దయా దాక్షిణ్యాలకు, అనుగ్రహాలకు పాత్రులైనవారినే నియమించాలనడం సరియైన విధానం కాదు.

రూరల్ బ్యాంక్సు, లార్జిస్కేల్ సొసైటీసును ఆర్గనైజ్ చేస్తున్నప్పుడు కొన్ని ఆర్డర్సును మార్చుచున్నారు. గత సంవత్సరం లార్జిస్కేల్ సొసైటీస్‌ను ఆర్గనైజ్ చేయునప్పుడు 4,5 మైళ్ళ చుట్టు ప్రక్కలఉండు 5,6 గ్రామాలను సమీకరించి పదివేల రూపాయల share capital ను వసూలుచేయాలని చెప్పినారు. అలాగే కొంతమంది ఉత్సాహంతో 5,6 గ్రామాలను కలుపుకొని share capital ను ప్రోగుచేసి నారు. దర్శి గ్రామములో 4500 జనాభాఉన్నప్పటికి మూడువేలు మాత్రమే share capital గా వసూలుచేసినారు. చుట్టుప్రక్కల గ్రామాలలో పదివేల రూపాయలు share capital గా వసూలుచేసినారు. వారు సొసైటీసును ఏర్పాటుచేయమని అడిగితే డిపార్టుమెంటు కొన్ని అభ్యంతరములను తెలుపుచున్నది. ఈ మధ్య ఐదువేల జనాభా కలిగిన గ్రామంలో ఏడువేల share capital ఉన్నా సరిపోతుంది అన్నారు. కాని నాలుగువేల జనాభాకలిగిన గ్రామంతో మరొక గ్రామాన్ని కలుపుటకు వీలులేదని అభ్యంతరం తెలుపుచున్నారు. లార్జిస్కేల్ సొసైటీలను పెట్టుతామని అనేక గ్రామాలలో తిరిగి డబ్బుకూడ వసూలుచేసిన తరువాత "ఈ నాడు మేము సొసైటీలను పెట్టము" అంటే ఆప్రజలలో సొసైటీలు అంటే ఎటువంటి అభిప్రాయంకలుగుతుందో ప్రభుత్వం గ్రహించాలి.

నిన్నటిదినం షుగర్ ఫ్యాక్టరీస్‌ను కోఆపరేటివ్ సిస్టంమీద పెట్టాలని మంత్రిగారు అన్నారు. ప్రజలుఎంతో ఉత్సాహంతో ఉవ్విళ్ళూరుతూ పట్టుదలతో మూడు ప్రాంతాలలో డబ్బువసూలు చేసినారు. డబ్బువసూలు చేయకమునుపు డబ్బువసూలు చేస్తేనేగాని లైసెన్సు ఇచ్చుటకు వీలులేదు అన్నారు. డబ్బువసూలుచేసినాము, లైసెన్సు ఇవ్వమని ఈ రోజుఅడిగితే ఫారిన్ ఎక్స్చేంజి తక్కువఅయినది, దిగుమతులు తగ్గినవి అందువల్ల మెషీనరీ రావడంలేదు అనే నెపంతో వాయిదా వేస్తే ప్రజానీకంలో కోఆపరేషన్ అంటే ఎటువంటి అభిప్రాయం కలుగుతుందో ఆలోచించాలని ప్రభుత్వమును కోరుచున్నాను. ఇదిప్రజల అవసరాలను తీర్చే కోఆపరేషన్ కాదు. ప్రభుత్వం మాటలలో చెప్పుచున్నది. కాని ప్రజలు ఇందుకు పూనుకున్నప్పుడు ప్రభుత్వంనుండి తగిన సహకారం, ప్రోత్సాహం లభించదు అనే అభిప్రాయం ప్రజలకు కలుగుచున్నది. బొంబాయిలో దాదాపు 15 ఫ్యాక్టరీలు ఈ సిస్టంమీద నడుస్తున్నవి. ఉత్తర ప్రదేశ్ లో కొన్నింటికి లైసెన్సులు ఇచ్చినట్లు ఈ మధ్య పేపర్లలో చదివినాము. ఆంధ్రప్రదేశ్ లోఉన్న మూడు పంచదార మిల్లులను కోఆపరేటివ్ సిస్టంపై స్థాపించుటకు ఫారిన్

ఎక్స్చేంజి ఇబ్బందుల వల్ల మెషీనరి తెచ్చుటకు అవకాశంలేదు అనిచెప్పుతు న్నారు. కాని ఇతర రాష్ట్రాలలో అవసరచర్యలు తీసుకుంటున్నారు. సహకార సంఘాలద్వారనే సోషల్ వెల్ఫేర్‌ను కూడా సాధించవలసి ఉన్నది. గ్రామాలలో అనేకమంది వెనుకబడినవారు ఉన్నారు. చాకలి, మంగలి, కుమ్మరి, వడ్రంగి మొదలగు వృత్తులవారున్నారు. వారందరికి వృత్తి సంఘాలను పెట్టి సౌకర్యాలను కలుగచేయాలి. ఈనాడు fishermen Societies ను ఏర్పాటుచేస్తున్నారు. ఫారెస్టుకూపు సొసైటీలను ఏర్పాటు చేస్తున్నారు. లేబర్ కాంట్రాక్టు కోఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేస్తున్నారు. వీటివల్ల ఎవరికైనా ఏవిధమైన సౌకర్యము అయినా లభించిందా అని ప్రభుత్వమును ప్రశ్నించుచున్నాను. లేబర్ కాంట్రాక్టు సొసైటీస్‌ను ఏర్పాటు చేసినతరువాత హైవేస్ డిపార్టుమెంటువారు పనులు ఇచ్చుటకు వీలులేదని స్పష్టంగా చెప్పినారు. శాసనసభలో మొన్నటి దినం పబ్లిక్‌వర్క్సుమీద చర్చసందర్భంలో కార్మికసహకార సంఘాలకు పదివేల రూపాయలు విలువచేసే పనులు ఇస్తామని చెప్పినారు. కానివారు ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ దగ్గరకువెళ్ళినచో "మీరుకూడా టెండర్సు పెట్టండి; తరువాత ఆలోచిస్తాము" అని చెప్పినారు. గతరెండు సంవత్సరములనుండి అనేకసార్లు వాగ్దానాలుచేసినారు కాని ఇంతవరకూ లేబర్ కాంట్రాక్టు సొసైటీస్‌కు ఒక్కపనికూడ ఇచ్చినట్లులేదు. ఈ మధ్యప్రశ్నల సందర్భంలో మంత్రి నరసింగరావు గారు "వారికి సూపర్‌వైజర్సు లేనందున పనులను సకాలంలో సక్రమంగా చేయలేర"ని చెప్పినారు. ప్రతి కంట్రాక్టరుకు అనుభవంకలిగిన సూపర్‌వైజర్సు ఉన్నారా? ఐనప్పటికి, ప్రభుత్వ డిపార్టుమెంటు యొక్క సహకారంతో పనులు జరుగుచున్నవి. వీరిచేతకూడా అలాగే చేయించవలయును. ఇతర సంఘాలవారు కూడా ఆయా డిపార్టుమెంటులకువెళ్ళిఅడిగిన "టెండర్సుకురండి లేకపోతే మేము ఏమీసౌకర్యంచేసేది లేదు" అని ఖచ్చితంగా చెప్పుచున్నారు. ఫిషర్‌మెన్ సొసైటీసుకు గూడ ఒక్కచెరువును ఇవ్వడంలేదు. గ్రామాలలో ఇట్టి సంఘాలవారికి పంచాయతి బోర్డువారికి చిన్న చిన్న తగాదాలు వచ్చిన సందర్భములలో పంచాయితి బోర్డుకు ఇస్తున్నారు. ఈ సొసైటీలకు సౌకర్యములు కలుగజేయుటలేదు. చిన్న చెరువులను ఫిషర్‌మెన్ సొసైటీలకు ఇచ్చుటలేదు. చాలా ఉదాహరణలు ఇవ్వగలను. కాని అధ్యక్షులు చాలా తక్కువ సమయమును ఇచ్చినారు. ఇలాంటి తగాదాలు రాకుండ ఫిషరీస్ డిపార్టుమెంటు, లోకల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు ఉద్యోగులు

కూర్చొని సమన్వయపరచి ఎవరికిచెరువులు ఎక్కడెక్కడ కావాలో నిర్ణయించేయుటకు ఎందుకు ప్రయత్నంచేయకూడదు?

ఆంధ్రదేశంలో ఫీల్డులేబర్ కో ఆపరేటివ్ సొసైటీస్ దాదాపు వెయ్యిఉన్నవి. వాటికి 72వేల ఎకరాల భూమిని ఇస్తామని చెప్పి దానిలో 1/3 భూమిని మాత్రమే ఇవ్వడం జరిగింది. మిగిలినది పెద్దవారంతా తీసుకున్నారు.

అదేవిధంగా వీవర్సు కోఆపరేటివ్ సొసైటీస్ ఉన్నవి. వాటిలో ఎంత మంది సభ్యులుగా చేరినారు ? చేరనివారికి రక్షణ ఏమిటి ? తయారైన కొన్ని లక్షల గజముల గుడ్డ నిలిచి ఉండిపోతున్నది. దానికి తగిన మార్కెటు సౌకర్యములు కలుగచేయుటకు ప్రభుత్వం తీసుకొనే చర్యలు చాలా తక్కువగానే ఉన్నవి.

తెలంగాణాలో Grain banks అని గ్రామాలలో ఉన్నవి. వాటిలో చాలా లోపములున్నవి. కొద్దిమందిమాత్రమే లాభపడుతున్నారు, కనుక ప్రభుత్వము తగినచర్య తీసికొని ప్రజలకు న్యాయము కలుగజేయాలని కోరుతూ నాకీ అవకాశ మిచ్చినందులకు అధ్యక్షులకు ధన్యవాదములు అర్పించుచూ, ఇంతటితో విరమిస్తున్నాను.

*శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) :- అధ్యక్షా! ఈ డిమాండును ప్రవేశపెడుతూ మంత్రిగారు 'ఉత్పత్తిని పెంచటానికి, ఉత్పత్తి అయిన వస్తువులను క్రమ పద్ధతిలో పంపిణీచేయటానికి, మిగిలిన వస్తువులను ఉత్పత్తిదారే సూటిగా విక్రయించుకోటానికి సహకార ఉద్యమము ఉపయోగపడాలని, దానికొరకే ప్రభుత్వము ప్రయత్నిస్తోందని" సెలవిచ్చినారు. చాలా ఉన్నతమైన ఆశయాలతో ఈ సహకారఉద్యమము ప్రారంభించబడింది. కాని ఈనాడు సహకార సంఘములు రైతులకు కావలసిన సౌకర్యములు కలుగచేయ టములేదని అందరు గమనిస్తూనే వున్నారు.

Sri Mehdi Nawaz Jung :- May I appeal to those members who know English or Urdu to speak in English or Urdu for my benefit ?

Mr. Speaker:- Even if they don't know...

Sri Mehdi Nawaz Jung :- If they wish to-

Mr. Speaker :- If they can, let them talk either in English or Urdu for the benefit of the hon. Minister - for the benefit of everybody - so that he may be able to reply properly.

వస్తుంది తప్ప, ఈ రోజున తెలంగాణా ఉద్యోగుల మాదిరిగారాదు. 'మీ జీతాలను తగ్గించము అని" చెప్పడమే కాదు. మరొక ప్రమోషన్ వచ్చి నట్లయితే "మీకు అనుకూలంగా ఉండే పోస్టునే యెంచుకోమని' చెప్పిన ప్పుడు తెలంగాణా ఉద్యోగస్తులు రెండు విధాలుగా బాగుపడుతున్నారు. దిని ప్రకారం III grade లో ఉండే Clerk II grade కు ప్రమోషన్ యిట్లయితే యిక్కడ ఉన్న స్కేలు తీసుకొంటున్నాడు. అంటే దాదాపు 190/- రూ లు లేక 185/- రూ.లు జీతం తీసుకొంటు న్నాడు. II grade లో యున్నవారికి సూపరింటెండెంటు ప్రమోషన్ వచ్చినట్లయితే, యిక్కడ సూపరింటెండెంటు యొక్క జీతం చాలా తక్కువ, అందుకోసం ఆ ఫస్టు ప్రమోషన్‌లో ఆంధ్రకు సంబంధించిన 200/- గ్రేడు తీసుక్కొంటున్నారు. ఈ ప్రకారంగా, Higher scale తీసు కోవడంవల్ల తెలంగాణా ఉద్యోగస్తులు, సర్వీసెస్‌కు సంబంధించి లో ఉంచబడుతున్నారు. ఈ రోజున 3rd grade clerk నియమించబడ్డారంటే ఆయనకు అదే పెర్మనెంటు పోస్టు. మన ఆంధ్రలోలాగ రెగ్యులర్ సర్వీస్ కాదు L. D. C., U. D. C. కావడం, U. D. C. సూపరింటెండెంటు కావడం, సూపరింటెండెంటుఅసిస్టెంటు సెక్రటరీఅయ్యే అర్హతలు తెలంగాణా సర్వీసెస్‌లో లేవు. 3rd grade clerk is a permanent 3rd grade Clerk. అలాగే అన్ని ఆంధ్రప్రదేశ్ యేర్పడిన ఫలితముగా యేనాడూ ఊహించని ఫలితాన్ని తెలంగాణా ఉద్యోగస్తులు పొందుతున్నారు. దీని వల్ల ఆంధ్ర ఉద్యోగులకు నష్టంజరుగుతోంది. ఈనాడు ఒక L. D. C. ఆంధ్ర ప్రాంతములో ఉంటే అతనికి మూడుసంవత్సరాల సర్వీసు ఉంటుంది. కాని తెలంగాణాలో ఉండేటటువంటి L. D. C. కి ఎనిమిది సంవత్సరాల సర్వీసు యుంటుంది. కాబట్టి Quesion of promotion వచ్చేసరికి తెలం గాణా L. D. C. ప్రమోషన్ కావడానికి అవకాశం ఏర్పడుతోంది కాని ఆంధ్రకు సంబంధించిన L. D. C. ప్రమోషన్ కావడానికి యీవేళ కాదు- వచ్చే పది సంవత్సరాలకైనా ప్రమోటుఅయ్యే అవకాశంలేదు. వారికి పెర్మనెంటు పోస్టు లేదు. సీనియారిటీ ఉన్న ఫలితముగా, వారి యొక్క set up ఫలితముగా- యీనాడు ఆంధ్రదేశంలోయున్న ఆంధ్ర ఉద్యోగులు L. D. C, U. D. C. సూపరింటెండెంటులలో ఎక్కడఉన్నా సర్వవిధాలా నష్టపడుతున్నారు. కోపరేటివ్ శాఖకు సంబంధించి చూచి నట్లయితే 1954-55 లో సివిల్‌సప్లయిస్‌లో రిట్రెంచ్ కాబడిన ఇద్దరికి- అదివరకు వారు రీజినల్ ఆఫీసర్స్‌గా పనిచేసియుండుటచేత, జాయింట్

రిజిస్ట్రారు గ్రేడు యివ్వాలనే ఆలోచన సెక్రటేరియట్ లెవెలులో జరుగుతున్నదంటే చాల దురదృష్టకరమైన విషయమని అంటున్నాను. రీజినల్ ఆఫీసరుగా వారుమాత్రమేకాదు, మా డిప్యూటి రిజిష్ట్రార్లుకుండ, ప్రతిసర్కిల్‌లో డిప్యూటిరిజిష్ట్రారులేనప్పుడు రెండు, మూడు జిల్లాలకు ఒక డిప్యూటి రిజిష్ట్రారు ఉండేటప్పుడు, రీజినల్ ఆఫీసర్లుగా పనిచేశారు. ఈరోజున సెంట్రల్ ల్యాండుమార్టుగేజ్ బ్యాంక్ వ్యవహారాలు పరిశీలించేందుకు ముగ్గురు డిప్యూటి రిజిష్ట్రార్లు పని చేస్తున్నారు. వారికి ఉన్న qualifications యేమిటి? కోపరేటివ్ టెస్టు ప్యాసయ్యారా? లేకపోతే ఆడిట్‌టెస్టు ప్యాసయ్యారా? బుక్ కీపింగు అండ్ అకౌంటెన్సీ ప్యాసయ్యారా? వారికి ఉన్న experience యేమిటి? వీరందరిని డిప్యూటి రిజిష్ట్రార్లుగా top మీదపెట్టి, వారికి మాత్రమే జాయింటు రిజిష్ట్రారుగా ప్రమోషన్ యివ్వడానికి ఆలోచించినట్లయితే, ఆంధ్రదేశంలో ఉన్న ఎంతమంది డిప్యూటి రిజిష్ట్రార్లుకు అన్యాయం జరుగుతున్నదీ శక్రటేరియట్ లెవెలులో - మంత్రివర్గం ఆలోచించవలసిన అవసరం లేదా అని ప్రశ్నిస్తున్నాను? అంతే కాదు. 90/- రూ. లు, 100/- రూ, లు, 150/- రూ. లు, తీసుకొంటున్న సీనియరు ఇన్‌స్పెక్టర్లు నందర్నికూడ, ఆంధ్రలో ఉన్నటువంటి సీనియరు ఇన్‌స్పెక్టర్లుతో equate చేయమని ప్రభుత్వ N. G. O's కమిటి సిఫారసు చేసినతరువాతకూడ, ప్రభుత్వం తమదగ్గర ఆకాగితాలను నెలల పర్యంతము ఎందుకు ఉంచుకొంది? దీనికికూడ అనుమానం లేకపోలేదు. ఇప్పుడు ఉన్నటువంటి సీనియరు ఇన్‌స్పెక్టర్లు అందరికి Qualifications లేకపోయినా, tests లు లేకపోయినా, కోఆపరేటివ్ సబ్ రిజిష్ట్రార్లుగా తీసుకొనివచ్చి పైనపెట్టాలని అనుకొంటున్నట్లు తెలుస్తున్నది. అలా పెట్టడం సంభవిస్తే నేను ముందు చెప్పినట్లు వీరికి పదిసంవత్సరాల సర్వీస్ ఉంటుంది. ఇప్పుడు C. S. R గా ఉన్నటువంటి ఆంధ్ర ఉద్యోగులకు ఒకటి రెండు సంవత్సరాలు మాత్రమే ఉంటుంది. ఒక L. D. C. నుంచి లేకపోతే జూనియర్ ఇన్‌స్పెక్టరునుంచి, సీనియర్ ఇన్‌స్పెక్టరునుంచి, C. S. R. పోష్టుకు వచ్చేందుకు 15 సంవత్సరాల కాలం పడుతుంది. కాని ఈ 15 సంవత్సరాలు అయినా, ఒక C. S. R మీద, ఈ సీనియర్ ఇన్‌స్పెక్టరు, ఏవిధముగాను Qualifications లేకుండా, Tests Pass కాకుండా, పైకివచ్చేటట్లుగా ఉంటే, ఆంధ్రదేశంలో వచ్చేపది సంవత్సరాలలో రానున్నటువంటి డిప్యూటి రిజిష్ట్రార్ల కంటె, తెలంగాణానుంచి

తాలుకాలలో డెల్టాప్రాంతాలలోని 17 తాలూకాలలో పెట్టటమే సాధ్యమవుతుంది కాని అన్ని తాలూకాలలో సాధ్యం కాదు. ఆ విషయం ప్రభుత్వము ఆలోచించాలని కోరుతున్నాను. ఇప్పటికి ఆర్గనైజ్ చేస్తున్న సొసైటీలు చాలా వున్నాయి. వాటిని రిజిష్టరు చేయకుండా వెనక్కు త్రోసి వేస్తున్నారు. నెల్లూరు జిల్లాలో దర్శి తాలూకాలోని మారెళ్ళలో ప్రజలు ముందుకువచ్చి, కోరిన వాటాధనం ఇచ్చినా, డిప్యూటిరిజిస్ట్రారు రికమెండ్ చేసినా రిజిస్ట్రారు ప్లానింగ్ కమిషన్‌వారు చెప్పిన డైరెక్షన్స్ అడ్డురావటంవల్ల తాను రికమెండ్ చేయటంలేద”ని వారు చెప్పటంవల్ల అక్కడ ఆ సంఘం యేర్పాటు చేయటానికి వీలులేకపోయింది.

అలాంటి పరిస్థితులలో ప్రజలకు ఈ సహకార ఉద్యమము ద్వారా సహాయము చేయాలి అనుకొన్నప్పుడు, పరస్పర సమన్వయ దృక్పథము అవసరము. మన రాష్ట్రి ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వము అవలంబిస్తున్న పద్ధతులవల్ల యీ సహకారోద్యమము కుంటుపడడానికి అవకాశం ఉన్నది. ఈ నాడు కుటీర పరిశ్రమలకు ఆలనా పాలనలేదు. దీని ఫైనాన్సింగ్‌కు సంబంధించి, యెవరికైనా బాధ్యత ఉన్నదా? లేక సూపర్‌విజన్‌కు సంబంధించి యెవరికైనా బాధ్యత ఉన్నదా? టెక్నికల్‌గా, సూపర్‌వైజరీస్టాఫ్ యిచ్చేదానికి యెవరికి బాధ్యత ఉన్నది? ఎవరిని అడిగినా “కోపరేటివ్ డిపార్టుమెంటుకు మాకు సంబంధంలేదు” అంటారు. ఇండస్ట్రియల్ డిపార్టుమెంటును అడిగితే మాకు సంబంధంలేదు అంటారు. నిజముగా సహకార సంఘాలద్వారా యీ చేతివృత్తులను బాగు చేయాలి అనుకొంటే, అన్ని వృత్తులకు సహకార సంఘాలుపెట్టి ఒక ప్రత్యేక జాయింటు రిజిస్ట్రారును వేయండి! ఈ నాడు అశేషమైనటువంటి చేతివృత్తులన్నింటికి జాయింట్ డైరెక్టరు ఆఫ్ ఇండస్ట్రీస్ ఉన్నాడు. అంత మాత్రంచేత చాలదు. అడ్మినిస్ట్రేటివ్ వ్యవహారము, ఫైనాన్సింగ్ వ్యవహారము, సూపర్‌విజన్ వ్యవహారం అన్నీ పరిశీలించుటకు మరొక జాయింట్ రిజిష్ట్రార్ ఆఫ్ కోపరేటివ్స్ చాలా అవసరం. అంతేకాకుండా ఫైనాన్సింగ్ ప్రోబ్లమ్, మార్కెటింగు ప్రోబ్లమ్, రామెటీరియల్సు ప్రోబ్లమ్- ఈ మూడింటిని పరిష్కరించడానికి ఒక సెంట్రల్ ఇనిస్టిట్యూషన్‌ను ఏర్పాటు చేయాలి. ఈ రోజున దీర్ఘకాలిక అప్పులు ఇవ్వడం కోసము ల్యాండు మార్టుగేజ్ బ్యాంకుపెట్టినారు. షార్టు టరములోన్సు ఇవ్వడం కోసము స్టేంటు అపెక్సు బ్యాంక్సుపెట్టి వీవర్సుకు సహాయం చేస్తు

న్నప్పుడు, గృహ పారిశ్రామిక సహకార సంఘాల పనిపాటలను, సమన్వయిము చేయడానికి ఒక సెంట్రల్ ఇన్‌స్టిట్యూషన్‌ను పెట్టకూడదా? నాలుగు సంవత్సరాలనుంచి చెబుతూన్నప్పటికి ప్రభుత్వం అట్టి సంఘ ఏర్పాటుకు పూనుకోకుండా ఉన్నదంటే విమర్శించడానికి అవకాశం యిస్తున్నారు అని చెప్పవలసి వస్తుంది.

మొన్న జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిమాండు చర్చకు వచ్చినప్పుడు ఆంధ్ర ఉద్యోగులు లాభించి పోతున్నారని, తెలంగాణా ఉద్యోగస్తులకు అన్యాయం జరుగుతున్నదని- అటు ఆంధ్రసభ్యులు, ఇటు తెలంగాణా సభ్యులు కూడ మాట్లాడారు. ఈ విషయంలో కొన్ని వివరాలను మాత్రము ఈ సభముందు పెట్టదలచుకొన్నాను. తెలంగాణా ఉద్యోగులకు లాభం కలుగ జేయాలనే ఉద్దేశ్యముతో ఆంధ్ర ఉద్యోగులకు నష్టము కలిగించడానికి, ఆంధ్ర ప్రదేశ ప్రభుత్వం ప్రయత్నించకూడదని మాత్రం, ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందువల్లనంటే యీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం anxiety వల్లగాని, నిర్బంధమువల్లగాని, లేక ఒత్తిడి యెక్కువ అగుటవల్లగాని, ఆంధ్ర ఉద్యోగులకు నష్టంవచ్చే ప్రయత్నం తలపెట్టవచ్చు. Merge అయ్యే లోపున ఆంధ్రలో ఉన్నటువంటి యావన్మంది ఉద్యోగులు, పెర్మనెంటు చేయబడ్డారా? తెలంగాణాలో ఉన్నటువంటి ఉద్యోగులందరూ, వారు యే కేటగిరిలో ఉన్నప్పటికీ 3rd grade లో ఉన్నా, 2nd grade లో ఉన్నా, 1st grade లో ఉన్నా, అసిస్టెంటు సెక్రటరీ గ్రేడులో ఉన్నా, డిప్యూటీ సెక్రటరీగ్రేడులో ఉన్నా- యే పోస్టులోఅయితే ఉన్నారో. ఆ పోస్టులోనే పెర్మనెంటు చేయుట జరిగినది. దీనినిబట్టి తెలంగాణా ఉద్యోగులకు terminal benifits యేవిధముగా ఉంటాయో ఆలోచించుకోవచ్చు. కాని ఆంధ్రకు సంబంధించినది రెగ్యులర్ సర్వీస్ కావడంవల్ల, మనకు ఉన్నటువంటి substantive posts కు, working posts కు యే విధముగానూ సంబంధము లేదు. ఉదాహరణకు జోసఫ్ రెడ్డిగారు యిప్పుడు Joint Registrar of Co-operative societies గా వర్కు చేస్తున్నప్పటికిని ఆయన hold చేస్తుండే substantive post యే C. S. R. లేక యే సీనియర్ ఇన్‌స్పెక్టరో అయివుంటుంది. జాయింట్ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్‌గా పనిచేస్తున్న జోసెఫ్ రెడ్డిగారు ఆంధ్రప్రాంతమునుండి రిటైరు అయితేఆయనకు రాబోయే terminal benefit ఒక C.S.R. పోస్టుమీద నే

*శ్రీ ప్రగడ కోటయ్య :- తక్కావి ఋణములనుకాని, ఎగ్రికల్చరల్ ఇంప్రూవ్‌మెంటులోన్స్ కాని, మెన్యూర్ లోన్స్‌గాని ఈనాడు ప్రభుత్వము తన స్వంత సిబ్బందిద్వారానే పంపకం చేయిస్తున్నది కాని రైతులకు చేరవలసిన పరపతి సౌకర్యము సహకార సంఘాలద్వారా చేరినపుడే ఎవరికో ఒకరికి ఈ సౌకర్యములు అదనంగా కల్గుతున్నవనే భావం ప్రజలలో తొలగటానికి అవకాశం ఉంటుంది అన్యాయముజరిగితే సహకార సంఘములలో అప్పీలుచేసుకోటానికి అవకాశం వుంటుంది.

ఓవర్ లాప్పింగ్ తగ్గించటానికి మన ప్రభుత్వము ఎటువంటి పద్ధతులూ అవలంబించటములేదని మనకు తెలుస్తూనే వున్నది. గవర్నమెంటుకు సంబంధించినవి విలేజి క్రెడిట్ సొసైటీలు చాలా వున్నవి. వాటికి సెంట్రల్ బ్యాంకులు అప్పు ఇవ్వకూడదు అన్న కారణంచేత వాటి పునరుద్ధరణకు ఎవరూ పూనుకొనటంలేదు. కొంతమంది సభ్యులు తీసికొన్న బాకీని చెల్లించరు. ఈ సంఘాలు గవర్నమెంటు క్రిందవుంటే, కొత్త సభ్యులు చేరినా, పాత సభ్యులు అప్పు తీసుకొనకుండావుంటే, వారికి అప్పులు ఇప్పించే పద్ధతిని ప్రభుత్వం ప్రవేశపెడితే ఈ సంఘములు పునరుద్ధరింపబడటానికి వీలువుంటుంది. తెలంగాణాలోని రైతులు ఈ నాడు పరపతి సంఘాలు కావాలని కోరుతున్నారు. ఈ రోజు వున్న సంఘములు, వున్న ఆస్థినిబట్టి అప్పులను ఇచ్చే అధికారమును కలిగివున్నవి. రెండు ఎకరాల మాగాణిగల రైతుకు, అతను కట్టే శిస్తుకు 5 రెట్లు అప్పు ఇవ్వటానికి అవకాశంవుంది. అదే విధముగా మెట్టభూమి కల్గిన రైతుకు, అతను కట్టేశిస్తుకు 10 రెట్లు అప్పుదొరికే వీలువున్నది. తోటలపై కూడా అదే విధంగా అప్పుదొరికే అవకాశం వున్నది. ఈ విధానమువల్ల తెలంగాణా ప్రాంతములో ఈ సంఘాలలో చేరిన రైతులకు, కావలసినంత అప్పు లభించటములేదు. అక్కడ లార్జిసైజ్ కోపరేటివ్ సొసైటీలకు యిస్తున్న షేర్ కాపిటల్‌ను తెలంగాణాలో కూడా సెంట్రల్ కోపరేటివ్ బ్యాంకుకుఇచ్చి, వాటియొక్క మాగ్జిమమ్ బారోయింగ్ కెపాసిటీని పెంచితే, రిజర్వు బ్యాంకులోని క్రెడిట్‌ను సెంట్రల్ బ్యాంకు తీసికొని రైతులకు పంపకం చేయటానికి అవకాశము వుంటుంది. ఈ large sized societies ను రూరల్ బ్యాంకులను సెంట్రల్ బ్యాంకు దయాదాక్షిణ్యాలపై వదలటానికి వీలులేదు. ఈ నాడు అప్పు కావాలని దరఖాస్తు పెడితే 6, 7 నెలల వరకు సమాధానము రావటంలేదు. అందువల్ల ఈ సహకార

సంఘాలపై ప్రజలకుగల అవిశ్వాసాన్ని తొలగించటానికి సెంట్రల్ బ్యాంకులో కొన్ని Laws ను provide చేసి Loan Committees ను ఏర్పాటు చేయాలి. ఆ ప్రాథమిక సంఘాలు పంపించే దరఖాస్తులను వెంటనే పరిశీలించి అప్పులు ఇచ్చే అధికారమును ఆ కమిటీకి ఇవ్వాలి. లేదా ప్రెసిడెంట్‌కు ఇవ్వాలి. లేదా డిపార్టుమెంటునుండి వచ్చిన ఆఫీసర్‌కు "ఈ పరిమితిలోపు వచ్చిన ధరఖాస్తులకు" అప్పులు మంజూరుచేసే అధికారమును కలుగచేయాలి. అలా చేస్తేనే రైతుల పరిస్థితిని బాగు చేయటానికి వీలువుంటుంది.

మార్కెటింగ్ సొసైటీల గురించి మంత్రిగారు ఎంత గొప్పగాచెప్పినా, రైతులకు ఏ హక్కులు, ఏ సదుపాయములు కల్గినాయని ఆలోచిస్తే అట్టివి తక్కువని స్పష్టమవుతుంది. విజయవాడలో వున్న మార్కెటింగ్ సొసైటి ఉల్లిపాయల ఎగుమతికిగాని, మిర్చి ఎగుమతికిగాని, ఏమీ కృషి చేయటంలేదు. వాణిజ్య పంటల ఎగుమతికి విజయవాడలోని మార్కెటింగ్ సొసైటి ఎగుమతి చేయాలంటే డబ్బు ఎక్కడనుండి వస్తుంది? షేర్ కాపిటల్ ఎంత? మాగ్జిమమ్ బారోయింగ్ కెపాసిటి ఎంత? స్టేటు బ్యాంకుగాని, రిజర్వు బ్యాంకుగాని ఇచ్చిన credit ఎంతో మంత్రిగారు ఆలోచించాలని మనవిచేస్తున్నాను వాణిజ్య పంటల ఎగుమతికి కృషి చేస్తున్నామని చెప్పటమేకాని క్రియలో రైతులు, వర్తకుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడివున్నారు. "Co-operative marketing is completely a failure in Andhra Pradesh" అని చెప్పటానికి మనం సిగ్గుపడవలసినపనిలేదు. ప్లాన్‌లో large sized societies గురించి ఉదారంగా సెలవిచ్చారు. ఢిల్లీలోకూర్చునివున్న ప్లానింగ్ కమిషన్ "రెండుమైళ్ళ విస్తీర్ణములో, నాలుగు వేల జనాభాకలిగిన ప్రాంతములో 10 వేల వాటాధనము వసూలుచేస్తే large sized societies పెట్టటానికి వీలువుంటుంది. మేము షేర్ కాపిటల్‌లో పార్టిసిపేషన్ అంగీకరించటానికి వీలువుంటుంది" అని చెబితే ఆంధ్రదేశములో అటువంటి పరిస్థితులు వున్నయా. అని మన ప్రభుత్వము ఆలోచించవలసి వుంది. వారు చెప్పినట్లుగా రెండుమైళ్ళ విస్తీర్ణములో నాలుగు వేల జనాభా కలిగిన ప్రాంతములో, 10 వేల వాటాధనం ఇవ్వగల ప్రదేశములేనప్పుడు large sized societies పెట్టటము సాధ్యముకాదని చెప్పటం మంచిదికాదు. ఆంధ్రదేశములో వుండే

వచ్చేటటువంటి సీనియర్ ఇన్‌స్పెక్టర్లు డిప్యూటి రిజిష్ట్రార్లు కావడమే కాకుండా, వారే సీనియర్లుగా ఉండి, ఆంధ్రప్రదేశ్ యావత్తూ వారిపరిపాలనలోనే, వచ్చే 30 సంవత్సరాల వరకు సాగడానికి అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వం చాలా దూరదృష్టితో ఆలోచించాలి, ఈసందర్భంలో యేనిర్ణయం చేస్తే, యేవిధముగా ఆంధ్ర ఉద్యోగులకు ఎఫెక్టు అవుతుందో, అనే ఆలోచన లేకుండా, మనం anxiety తో, తెలంగాణాతో కలిశాము. అదివెనుకబడిన ప్రాంతము, అంటే- తెలంగాణా కంటె వెనుకపడిన ప్రాంతాలు లేవా అని అడుగుతున్నాను ? తెలంగాణాలో కూడా ముందుగా ఉన్న ప్రజలు లేరా అని అడుగుతున్నాను? ఈవేళ గుంటూరు జిల్లాను తీసుకుంటే బాపట్ల తాలూకా, రేపల్లె తాలూకా, తెనాలి తాలూకాలు మాత్రమే కాస్త ముందుకు వచ్చాయికాని, ఒంగోలు, వినుకొండ, మాచర్ల తాలూకాలలోని ప్రజలు తెలంగాణాలోకంటె నికృష్టమైన జీవితాన్ని సాగిస్తున్నారని మనవిచేస్తున్నాను. "తెలంగాణ" "ఆంధ్ర" అనేటటువంటి భేదభావాన్ని, రెచ్చకొట్టి స్వప్రయోజనం కోసము ప్రయత్నించడము మంచిదికాదని విజ్ఞప్తిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ పి. నరసింహప్పారావు (పాలకొండ):- అధ్యక్షా ! Co-operation అంటే అందరి Co-operation అని అర్థము. అందరికి సహాయంచేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ శాఖ పెట్టాము. ఈ శాఖవ్యవహారాలు సక్రమంగా ఉండేలాగ చూడవలసిన ఆవశ్యకత ఎంతైనాఉంది. కానీ ఈ నాడు ఈ Department లో చాలా అక్రమాలు జరుగుతున్నాయని మనవిచేస్తున్నాను. క్రిందనుంచి రైతులు, ప్రజలు పంపుకొన్న కాగితాలకు 6సంవత్సరాలైనా పై అధికారులు సమాధానం ఇవ్వనిపరిస్థితిలో ఉన్నారు. ఈ Department శ్రీకాకుళంజిల్లాలో చాలా అన్యాయాలు చేస్తోందని మనవిచేస్తున్నాను. అక్కడి Society President అన్యాయం చేశారని ఒక అర్జీపెట్టుకొంటే దానివిషయమై బొత్తిగా action తీసుకోలేదు, ఎవరో బాకీ ఉన్నారని పాలకొండ Society ని రెండు సంవత్సరాల క్రితం "సూపర్‌సీడ్" చేశారు. వెంటనే బాకీ ఉన్నడబ్బుకట్టేసి, మాకు Society ని పెట్టమని రెండు సంవత్సరాలనుంచి అడుగుతున్నా ఈ నాటివరకూ దానికి దిక్కుదివాణం లేదు.

[*Sri S. Ranganatha Mudaliar in the Chair*]

Department కు ఎన్నిఅర్జీలు పెట్టుకొన్నా లాభంలేకుండా ఉంది. ప్రభుత్వంఉన్నదా? లేదా? ఉద్యోగస్థులు ఏమిచేస్తున్నారు? వారు జీతాలు తీసుకొంటున్నారా? లేదా? అని ప్రజలు మావద్దకువచ్చి అడుగుతున్నారు. ఈ ఉద్యోగులు చేసిన దానికి ప్రభుత్వానికి కూడా affect ఇస్తోందని నేను మనవిచేస్తున్నాను.

పాలకొండ తాలూకా బాసూరు గ్రామం మూడువేల జనాభా గల ప్రాంతం. ఈ గ్రామ ప్రజలు తమకు ప్రత్యేకంగా Society కావాలని సొమ్ము వసూలుచేసి, ఒక సంవత్సరంనుంచీ Society ని ఏర్పాటుచేయమని అడుగుతున్నారు, Block లో కూడా petition పెట్టుకొన్నారు. Deputy Registrar వచ్చి ప్రక్క గ్రామంలోని Society లో చేరమని చెబుతున్నారు. "మా బ్రతుకు మేము బ్రతుకుతాము, ఎప్పటి డబ్బు అప్పుడు కట్టివేస్తాము, మాకు వేరే Society కావాలి" అని ప్రజలు అడుగుతుంటే, మధ్యన మంత్రసానిలాగా ఈ Deputy Registrar ఆ విధంగా ఎందుకు చెబుతున్నారు? వారు ప్రజలకు అన్యాయంచేస్తున్నారు.

పాలకొండ, చీపురుపల్లి, పార్వతీపురం, బొబ్బిలి, సాలూర్, ఈ అయిదు తాలూకాలు పాతవిశాఖపట్టణం జిల్లాలో ఉండేవి. ఇదివరకు గంజాం జిల్లా వేరుగాఉండేది. తరువాత గంజాంజిల్లానుంచి ఆరుతాలూకాలు వేరయ్యాయి. ఈ ఆరు తాలూకాలు, విశాఖ జిల్లాలోని పైన చెప్పిన అయిదు తాలూకాలను కలిపి ఒక జిల్లాఏర్పాటు చేశారు. ఈ విధంగాచేసినందుకు సంతోషించాము. శ్రీకాకుళంలోని Co-operative Bank ఎంతకాలం క్రిందటపుట్టిందో? ఎన్నిసార్లు "సూపర్‌సీడ్" అయిందో తెలిసికోవలసిందని కోరుతున్నాను. దీనిచరిత్ర "పుబ్బలో పుట్టి, మఖలో మాడిపోయినట్లు" కనిపిస్తున్నది. ప్రతి సంవత్సరం ఈ Bank రావడం డబ్బుతినేస్తున్న కారణంచేత, "సూపర్‌సీడ్" చేయబడడం జరుగుతోంది. మేము సుఖిఞంగా బ్రతుకుతున్నాము, మా ప్రజలందరు సౌఖ్యంగాఉన్నారు. ఇప్పుడు మా Co-operative business అంతా విజయనగరం Bank తోనేఉంది కాబట్టి మమ్మల్ని ఈ విధంగానే బ్రతకనీయండి. మమ్మల్ని అనవసరంగా ఈ గందరగోళంతోనిండిన శ్రీకాకుళం Bankతో మాత్రం కలుపవద్దని కోరుతున్నాను. లేదా మా అయిదు తాలూకాలను వేరేఉండనీయండి. మేము ఏదోకొంతఉన్నవారి ఇంటిలో ఉన్నాము. లేనివారి ఇంటికి తీసుకుపోయి కలుపుతామంటే చాలా

అన్యాయంజరుగుతుందని నేను మనవిచేస్తున్నాను. ప్రజలందరు సమ్మతిస్తేనే శ్రీకాకుళం బ్యాంకులో కలపడం జరగాలి కాని, రాజకీయాలను ఈ వ్యవహారాలలో ప్రవేశపెట్ట వద్దని నేనుమనవిచేస్తున్నాను. ఈ రాజకీయాలవల్లనే Srikakulam Bank ఈ స్థితికివచ్చింది. మమ్మల్నిమాత్రం ఈ రాజకీయాలలో కలపవద్దని మనవిచేస్తున్నాను.

కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలలో దగ్గర దగ్గరగా Co-operative Banks ఉన్నాయి. ఇదేవిధంగా చాలా చోట్లఉన్నాయి. "మాకు డబ్బు ఉంది. మేము ఏ సంవత్సరం బాకీలు ఆ సంవత్సరం ఇచ్చివేస్తాం, మాకూ ప్రత్యేకంగా ఒక Bank పెట్టమని అడుగుతున్నవారిని తీసుకుపోయి, రాజకీయ గందరగోళాలతో నిండిన Bank తో కలుపుతామనడం చాలా పొరపాటని మనవిచేస్తున్నాను. మమ్మల్ని విజయనగరం బ్యాంకులోనే ఉండనీయండి, ఏ రెండో బ్యాంకుతోను కలుపవద్దని మనవిచేస్తున్నాను.

శ్రీ యల్. లక్ష్మణదాసు (పాతపట్నం-జనరల్): అధ్యక్షా! నేడు సహకార శాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన పద్దును ఆమోదిస్తూ, కొన్ని సలహాలు చెప్ప దలచాను. ఈ పద్దుపై మంత్రిగారు మాట్లాడుతూ Co-operative forming గురించి పరిశీలన చేయడానికి మనవారు కొందరు చైనా వెళ్ళినట్లు చెప్పారు. ఒక్క విషయాన్ని మాత్రం మంత్రిగారి దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తేదలచుకొన్నాను. చైనాలోని పరిపాలనా వ్యవస్థను, మన పరిపాలనా వ్యవస్థను పక్రమంగా పరిశీలన చేయవలెనని కోరుతున్నాను. చైనా, రష్యాలలో జరుగుతున్న విధంగా మనం కొరడాపట్టుకొని చేయిస్తే co-operative ఉద్యమమేకాదు, ఏ ఉద్యమమైనా, ఏవిధంగానైనా విజయవంతం చేసికోవడానికి అవకాశం ఉంది. కానీ మనది ప్రజాస్వామ్యం. ఇక్కడ ప్రజలలో చైతన్యంరావాలి. ప్రజలే దీనికి పూనుకోవాలనే పరిస్థితులు వచ్చినపుడు దీనిని సక్రమంగా చేయాలని మనవిచేస్తున్నాను. సహకార ఉద్యమంలో అనేక అవకతవకలు ఉండటం సహజం. ఎందుచేతనంటే ఈ Act ను బ్రిటిష్ సామ్రాజ్యవాదులు, ఏదో కొంతవరకు రైతులకు, ప్రజలకు credit facilities కలిగిస్తున్నామని చెప్పడానికి ప్రయత్నంచేసి సృష్టించారు. ఆ Act ను మనం అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నపుడు, అది సఫలంకాదు. దీనివల్ల ప్రయోజనంమాత్రం పొందతేమని మనవిచేస్తున్నాను. ఇంతవరకు సహకార శాఖలలో జరిగిన విషయం ఏమిటి? ఇప్పుడు Co-operative Central

Bank లో ఉన్న finance ఎంత? దానిపై మనం ఒక net work of Societies ప్రారంభించాలని ప్రయత్నం చేస్తున్నాము. వీటికి ఎక్కడ నుంచి credit వస్తుందనేది ఆలోచించకుండా మనం Societies ప్రారంభిస్తున్నాము. వీటికి సొమ్ముఇచ్చే అవకాశాలు లేకపోతున్నాయి. ఈపరిస్థితులలో సహకార ఉద్యమం ఒక పరిమితిలేకుండా ముందుకు పోవాలని ప్రయత్నంచేసినప్పుడు, దానికి కావలసిన ధనం ఎక్కడనుంచి తేగలమో ఆలోచించమని కోరుతున్నాను. ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారం మన ఆంధ్రదేశంలో ఉన్నరైతాంగానికి సంవత్సరానికి కనీసం రు 90 కోట్లు అప్పు కావాలని ఉంటే, దానిలో 4% లేక 5% ఈసహకార సంఘాలు ఇస్తున్నాయంటే, ఇవి రైతాంగానికి కలిగించే పరపతి ఏమాత్రమో మనం ఊహించుకోవచ్చు. అందుచేత ఈ Act ను సరిదిద్దాలనీ Co-operative Societies ను రద్దుచేయాలని కోరుతున్నాను. ఈనాడు ఉన్న co-operative Societies సక్రమంగా పనిచేయడంలేదని ప్రతివారు అంగీకరించక తప్పదు. ఎందుచేతనంటే Co-operative Society లో రు 250/- లేక రు 500/- లేక రు 1000/- లు అప్పు ఇస్తున్నప్పుడు, సంవత్సరంనాటికి తిరిగి అప్పు తీర్చమంటున్నాము. వారిలో ఎవరైనా తీర్చలేదంటే, మళ్ళీ కొత్త loan ఇవ్వడానికి అవకాశం లేదంటున్నాము. ఈపరిస్థితులలో ఎన్ని Societies సక్రమంగా పనిచేయగలవో, ప్రభుత్వం యోచన చేయాలని మనవిచేస్తున్నాను.

